మహాజా ఫిలిమ్స్
వీరాంజనేయ
నిర్మాత: సెహెచ్. ప్రకాశరావు.
దర్శకుడు: కె. కామేశ్వరరావు B.A.

నటీ నటులు

యస్. వి. రంగారావు

టి యల్. కాంతారావు

ముక్కామల, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి

త్యాగరాజు, మిక్కిలినేని, ఎ. వి. సుబ్బారావు

శివరాం, కృష్ణమూర్తి, వల్లం నరసింహారావు

జయకృష్ణ, భీమరాజు, రామరాజు, రాఘవ

మైనేపల్లి, మిస్టర్ మద్రాసు రామకృష్ణ

డాక్టర్ రమేష్, సీతారాం, B. A.

రాధాకృష్ణ, త్రినాధరావు, రామానుజం

& అర్జా జనార్ధనరావు

అంజలి, జి. వరలక్ష్మి

సూర్యకళ, జ్యోతి

పేణావతి, కల్పన

— అతిధి నటులు —

కాంచన - ప్రసన్నలక్ష్మి - వాసంతి

శశికళ - జయంతి

నాగయ్య - శోభన్‌బాబు - సత్యనారాయణ

రామకృష్ణ & K. జగ్గయ్య

— లక్ష్మీఫిలిమ్సు రిలీజ్

శ్రీ పద్మనాభ, విజయవాడ-3.

.... ప్రవేశిక ....

శ్రీ॥ ఎక్కడ రామకీర్తన మొకించుకయే విశదైన వేడ్కగా
నక్కడవచ్చి తంజలి కృతాంజలియై ప్రమదాశ్రుపూరముల్
పిక్కటిలంగ మైపులక బృందము పాదుకొనంగ పాడుచున్
జొక్కుచు నాడు సయ్యనిలసూను ప్రభానతభావు గొల్చెదన్!

అనంతకోటి బ్రహ్మాండాలలో అన్ని యుగాలలో సకల చరాచర జీవకోటిలో పుట్టిన ప్రతిఒక్క ప్రాణీ గిట్టక తప్పదు. అయితే, ధ్రువుడు, మార్కండేయుడు, అంజనేయుడువంటి కొద్దిమంది మహనీయులు చిరంజీవులై శాశ్వతబ్రహ్మకల్పాంతందాకా జీవిస్తూఉంటారు. ఈ మృత్యుంజయులలో అంజనేయుడు అమేయప్రభావుడు! అనవద్యచరితుడు!

త్రేతాయుగంలో రామకార్యంకోసం రుద్రాంశతో జన్మించిన కారణజన్ముడు. పుట్టినదాదిగా తనపుణ్యమే దాదిగా పెరిగిన పవిత్రపురుషుడు. అడ్డాలలో బిడ్డగా ఉన్నప్పుడే ఆకాశానికి ఎగిరి ఆదిత్యునే ఆటగాడు కొన్న ఉద్దండుడు! సూర్యవంశంలో జన్మించిన రామునికే తన జీవితాన్ని అంకితంచేసిన సేవాతత్పరుడు. రామదూతగా సీతమ్మ ప్రాణాలు; సంజీవరాయుడై లక్ష్మన్న ప్రాణాలు నిలబెట్టినధన్యజీవి! రాముడికన్నా రామనామమే మిన్న యని నిగ్గాపించిన భక్తాగ్రేసరుడు.

ద్వాపరయుగంలో గరుత్మంతుని గర్వాతిశయాన్ని, నారద తుంబురుల గాన మాత్సర్యాన్ని, అర్జునుడి అహంకారోద్రేకాన్ని క్రమంగా నిర్మూలమొనరించి భక్తిప్రభావాన్ని ప్రత్యక్షంగా నిరూపించినవాడు ఈ రామనామ జీవనుడే.

కలియుగంలో తనపేరు బలపరాక్రమ దానాలకు పర్యాయపదమై, భూతప్రేతపిశాచాలకు వజ్రఘాతమై, తలచినవారికి తప్పని బాసటగా, కొలిచిన వారికి కొంగుబంగారమై భక్తావళికి ప్రత్యక్షానుభవంగా, వెలసిన దైవమే అంజనేయుడు.

భగవంతునికన్నా భక్తుడే అధికుడని భక్తిమహిమముందు తదితరమైనవన్నీ అశక్తమేనని వేనోళ్ల చాటిచెప్పే అంజనేయుని అమృతగాథను, అపూర్వనైపుణ్యంతో కైలాసవాసులు బ్రహ్మశ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి గురుపాదులు చలనచిత్రకావ్యంగా వితరించారు

వారి అమూల్యరచనను చలనచిత్రంగా రూపొందించి భక్తిపూర్వకంగా ప్రేక్షకలోకానికి సమర్పించుకొంటున్నాము.

యత్రయత్ర రఘునాథకీర్తనం తత్రతత్ర కృతమస్తకాంజలిం
బాష్పవారి పరిపూర్ణ లోచనం-భావయామి పవమాన నందనం!

★ పాటలు ★

రచన : కీ॥ శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి

పాడినవారు : ఘంటసాల & బృందం

జయ జయ జయ జయ! వీరాంజనేయా!


జయహో! జయహో! వీరాంజనేయా!

శ్రీరామ రామ రామ!
జనకజా నయన కల్హారసోమ!
సకలలోకాభిరామా! శ్రీరామ
రామ పరిపూర్ణ కామ!!
ఆంజనేయ మతిపాటలాననమ్
కాంచనాద్రి కమనీయ విగ్రహమ్
పారిజాత తరుమూల వాసినమ్
భావయామి పవమాన నందనమ్.
జయ జయ జయ జయ! వీరాంజనేయా!
జయహో! జయహో! వీరాంజనేయా!
రామ నామమే నీపరమై
నామ మహిమే నీ వరమై
రామ కథా సుధా ఝురీ మాధురిలో
పరవశమందే వీరాంజనేయా!

2 బ్రహ్మ పద్యం

రచన : ఆరుద్ర

పాడినవారు :
బాలసుబ్రహ్మణ్యం



హనుమా! పావన రుద్రతేజమున నిత్య
బ్రహ్మచర్యంబుతో
అణిమాద్యష్ట విశిష్టసిద్ధుల అనన్యాదృశ్యశక్తిన్ చిరం
జీవ దీర్ఘాయువుతోడ వర్ధిలుము భూతప్రేత
సంఘాతముల్
దునుమాడంగల మేటివాడువు॥ భవద్భూరి
ప్రభావమ్ము లేనే॥



3 హనుమ పద్యం

రచన ;
కీ॥ శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి

పాడినవారు ; ఘంటసాల

వేయి సూర్యులలీల వెలుగొందువాడ!
అరుదైన చిరునవ్వుగల మోమువాడ!
ఇనవంశ వారాసిసోమ శ్రీరామ
హనుమకై అవతరించిన దైవరాయా.

పాట

రచన : కీ॥ శే॥ సముద్రాల
పాడినవారు: పి. సుశీల

సాకి : నీలాల నింగిలో పయనాలు చేసీ!
నాజాడ తెలియని స్వామిని చూసీ!
తెలుపుమా! చల్లని చందమామా!

పల్లవి : తెలుపుమా! చందమామా!
స్వామితో యీదీన ఆవేదనా!

చరణం: మాయలేడికి మురిసి
మరది గీతును దాటి
మాయావి చెరలోన
మ్రగ్గుచున్నాన నీ ॥తెలుపుమా॥

చరణం: ఏనాడు ఎడబాసి
ఎరుగనీ నేనూ
నినువీడి ప్రాణాలు
నిలుపగా లేదనీ
॥తెలుపుమా॥



చరణం: కనులలో నీరూపే
మనసులో నీస్మరణె
నిలిపి నీకోసమే
నిలిచి యున్నాననీ
॥తెలుపుమా॥

5 పాట

రచన : కొసరాజు
పాడినవారు:ఎల్. ఆర్. ఈశ్వరి & బృందం

పల్లవి : వచ్చావా! జతకాడా! నావాడా!
నీసరి ఎవ్వరు లేరురా! నీదాననేరా!



చరణం: అద్దము నోడించు
నీ ముద్దుమోము
దిద్దినట్లున్నాదిరా!
కందఉందిరా! గుండెలేదురా!
ఎందుకు? బెదురెందుకు?
ఎవ్వరైన నవ్విపోరా?
॥వచ్చావా॥

చరణం: బాపురే మాచేత చిక్కావులేరా!
బయటికి పోలేవురా!
బ్రహ్మచారివా? పెళ్ళియాడవా?
చూడరా! మాటాడరా!
పంతాలు చాలురారా! ॥వచ్చావా॥



6 హనుమ, సీతల పాట

రచన :
శ్రీ॥ శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి

పాడినవారు :
ఘంటసాల, పి. సుశీల

హనుమ: ఎందని వెదకను, ఎవ్వరి నడుగను
ఏమని అడుగను శ్రీరామా!
దయామయా! నీ నామస్మరణమే
దారిచూపవలె రామా! శ్రీరామా!

సీత : సాకి॥



శ్రీరామా! రఘురామా!
ఎవరిని పంపుదు నీదరికి
ఏగతి తెలుపుదు నావెతలూ
దారిని తెలిసీ ధర్మము నిలిపి
ననుగను శ్రీరామా! రామా!
దయగొను శ్రీరామా!

7 హనుమ పాట

రచన: శ్రీ॥ శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి
పాడినవారు: ఘంటసాల

సాకి : అహో! రామకథ
పల్లవి: హనుమ జనమకు తారకమౌ
ఆనంద ధాముని దివ్యకథ ॥అహో రామకథ॥
చరణం: దశరథ తనయుడు తపసి యాగము కాచి
మునితో మిధిలకు జేరి;

హరుని విల్ విరువ, బాలమైమరువ
సీతారాముల కళ్యాణమాయెనహో
॥అహో! రామకథ॥

చరణం: రాచిలుకలవలె రమణీరాముడు
వనముల విహరించగ
మాయలేడి ఎరజేసివారి విడ
దీసె పదితలల మోసాలవాడు
॥అహో రామకథ॥

చరణం: హృదయేశ్వరికై పరిభ్రమించే



ఘనశ్యామునికి –
రామునికి–శ్రీరామునికి
కపిరాజొకడు–
అనుచరుడై –ఆ
దేవిజాడలరయ బనిచె
అనుచరుల
॥అహో! రామకథ॥

8 పద్యము



రచన: కీ॥ శే॥ బిర్నీడి మోషేకవి

పాడినవారు : ఘంటసాల

తలకొక్కొక్క మనస్సుగల్గిన కొరఁతల్
దోచు కార్యమ్ములన్
తలకాయల్ పది మానసంబొకటి దానన్
బుద్ధిలో తక్కువై
కుల విధ్వంసపు కార్యఘట్టములకై
కోరాడుచున్నావు, నీ
చిలుమున్ ఛిద్రమడంగు కాలమరుదెంచెన్,
భద్రమో రావణా!

9 రావణదర్బారు నృత్యము
రచన : ఆరుద్ర
పాడినవారు : పి. సుశీల & పి. లీల

పల్లవి: మనసైన దానవురా!
మనసీయరా! నగధీరా !ఏలరా! వరా! రా!

అనుపల్లవి: మగువనినుు పిలువ బిగువా!
తగువా!
మరులుకొన నేరవా॥మనసైనదాననురా॥

చరణం: మారసుందరా! మనసుపడని

ఏ రమణినైన కొనగోట
తాకవని విన్నానురా!
మనసైన బాల నను
లేత పరువాల
పండించక మానవని
నమ్మి! ఉన్నానురా!
సామీ॥మనసైన॥

తిల్లాన: తగణ గణగణగణ గణగణయని నా
తనువు రవళించెరా!
తాకు తద్ధిమిత జేకు తుందరిత
అందమే నినదించెరా!
రారా రారాపు వలదుర దొరా!
శృంగార మధుర బంధురా!
సుధలానరా! అనరా! ఇది నీపై అనరా!

10 రావణుని పద్యం రచన, కీ॥ శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి
పాడినవారు, మాధవపెద్ది

తానొకవీరుడేఅయిన,ధైర్య
ముచాలినపోటుమానిసే
ఐన, పరాక్రమించి సమరాం
గణమందెదిరించి నిల్చి,ఆ
భానుకులప్రతిష్ఠపరివర్ధన
సేయగ చేతకానిచో
కానలబట్టిపోయి తలకాచు
కొనన్ తగునంచుపల్కుమా



11 పాట
రచన:
డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు:
పి. బి. శ్రీనివాస్,
పి. సుశీల



సులోచన, ఇంద్రజిత్‌ల
యుగళగీతం:

పల్లవి॥ఇంద్రజిత్: ఇంతకన్న మధురమైన

వింతఘడియయేదీ! వింతఘడియయేదీ॥

సులోచన : తొలినోముల పుణ్యరాశి
పలికెను ఈరేయీ ॥ఇంతకన్న॥

ఇంద్ర॥: చ॥ నాముంగిటగగనగంగనడయాడెను నేడే

సులోచన : నామదిలో నందనాలు నవ్వెను ఈనాడే!
॥ఇంతకన్న॥

ఇంద్రజిత్ : చ॥ నీచల్లనినయనమ్ములనేనుదాగిపోనా

సులోచన : నీడలేని వెలుగువోలె నిన్ను చేరుకోనా!

ఇంద్ర॥: చ॥ వీడిపోదుమనబంధమువిలయవేళనైనా

సులోచన : ఈజంటగమనముందముఏ జన్మలకైనా!

12 బలిపాట రచన : కొసరాజు

పాడినవారు: యల్. ఆర్. ఈశ్వరి & బృందం



మమ్మేలు మాతల్లి!
మాంకాళీ! మాంకాళీ!
కాళీ! జై! కాళీ!
అహా! మా పూజలందుకో
ఓం కాళీ! భద్రకాళీ!
అంబ! జగదంబ!
కల్లుకుండ లిత్తుమే!


పొంగళ్ళు పెడుదుమే!
పిలిచి, నిను పిలిచి
మది తలచి కొలిచేములే
లోకాలగెలిచేములే! ముల్లోకాలగెలిచేములే
మా యింటి వేల్పువే! ఓ అంటె పలుకవే
రామన్న లక్ష్మన్న నీ ముందె నిలిచెనే
బలినీకు చెల్లింతుమే! వీర
బలినీకు చెల్లింతుమే!

13 హనుమ పాట రచన శ్రీ॥ శే॥ మల్లాది రామకృష్ణ...

పాడినవారు : ఘంటసాల

పల్లవి: రామ! రామ! రామ! జయ! జయ!
రామ! రామ! రామ! జయ! జయ!

చ॥ ఇనకులజలనిధి
చంద్రమరామ
ఈశ్వరకార్ముక
భంజకరామ
ధర్మశౌర్యసంవ
ర్ధనరామ



ధరణీ తనయా మనోభిరామ!
॥రామ రామ రామ జయ జయ॥
చరణం॥ తనవారైన ధన్యుల మదిలో
కదలక నిలిచే కల్యాణరామ
నామం సతతం మననం చేసే
హనుమనేలే ఆనందరామ!
యీ హనుమనేలే ఆనందరామ ॥రామ॥



14 శ్లోకం
రచన:
కీ॥ శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి
పాడినవారు : ఘంటసాల

గంగాతరంగ కమనీయ
జటాకలాపం
గౌరీనిరంతర విభూషిత
వామభాగం
నారాయణ ప్రియమనంగ మదాపహారం
వారణసీ పురపతిం భజవిశ్వనాథం!

15 హనుమ పద్యం
రచన ;
కీ॥శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి
పాడినవారు: ఘంటసాల



హింసాకాండ కుపక్ర
మించుతరిరాజీవాక్ష
యీ ధర్మమిా
మాంసాలాపములేలనో, సమరసామ్రాజ్యాధిధాగ్రణీ
అంసాలంభిధనుర్ గుణంబు మొరయంగా
ఆపులన్ గూల్చవే
పుంసాం మోహనరూప యీరగడ మా పుణ్యమ్మె
రామప్రభో!

16 రామునిపద్యం
రచన:కీ॥శే॥మల్లాది రామకృష్ణశాస్త్రి
పాడినవారు : పి. బి. శ్రీనివాస్

గురుని అవమానపరచు అ కుటిలమతిని
కావ నీతరమా అహంకార హృదయ!



హరుడె ఎదిరించి నిల్చిన
తిరుగులేని
మత్సరమ్మున గూల్తు
నీవనగ నెంత!

17 హనుమ పద్యం

రచన: శ్రీ॥ శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి

పాడినవారు: ఘంటసాల



తిరుగులేని శరంబన్న
బిరుదు నీకు
నేటితో చెల్లునయ్యా నన్
చెనకవయ్యా
అనఘ నిన్మించు తన
యుడీ హనుమ అన్న
ఖ్యాతి నాకబ్బునయ్యా
రామయ్యా తండ్రీ!

18 పాట



రచన:
డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు:
ఘంటసాల, వి. బి. శ్రీనివాస్
రమణ, సరోజిని

రామనామమే మధురం! శ్రీ
రామనామమే మధురం! శ్రీరఘు
రామనామమే మధురం! మధురం! మధురం!

సీతమ్మ కనుపాపలు—ఈ పాపలు
శ్రీరామచరితమేచిన్నారిపాపలఆటలూ—ఈపాటలు
తాతవంటివాల్మీకిమోవిపైతరగనిముసిముసినవ్వులు
తల్లి జానకి ఉల్లములోన చల్లని ఆశలదివ్వెలు
కవలిచటు శుక్ల పక్ష సుధాకరునిరీతి
వికసించి చిరునవ్వు వెన్నెలలు చిందగా
అచట రామయ్య హృదయాంగణమ్మున రే
వళ్లు తీరని అమావాశ్యలే నిండగా
ఎందుంటివో జానకీ! జానకీ! యనుచు

తలపోయసాగె! విలపించసాగె!
కులగురు బోధలు ఆలకించి రఘు
కులపతి నెమ్మది పెంచె
స్వర్ణ జానకి సహితముగా
సవనము చేయగ నెంచె!
వాల్మీకి హృదయమ్ము వైదేహి గ్రహియించి
హనుమచే పసిడిరేగడమన్ను తెప్పించి
తన చిగురుకేల ప్రతిమను తీర్చిదిద్ది
అణువణువులోన తన అనురాగమద్ది
పావనీ! ఈ ప్రతిమ ప్రాణేశ్వరునిచెంత
చేర్చవయ్యా! యంచు సెలవిచ్చి పంపె
సవనమున సీత భూజాత యనిపించె!
యాగాశ్వం సాగినది! సాగినది
పర్ణశాల పరిసరాల చేరినది!
కవలుచూచిరి! గంతులేసిరి!
పట్టరాని ఆ హయమును పట్టువేసిరి!చేపట్టివేసిరి!
రాముడు:ఎంతెంతో ముద్దుగా వున్నారు, మిమ్ము
తల్లిదండ్రులు కన్నారు?

ఉయ్యాలలూగేటి ప్రాయాన, ఏల
కయ్యానికే కాలుదువ్వేరు?

లవ-కుశ:బాలురము మేమైతె మీకేమి! కన్న
వారితో మీకిచట పనియేమి?
వచ్చినది కయ్యానికే గదా! తమరు
వచ్చినది కయ్యానికే గదా! ముద్దు
ముచ్చటలతో ఇంక పనియేమి?
ఇదిగో! ఇదిగో! వందన బాణం!
ఇదిగో! ఇదిగో! శరసంధానం!

19 నారద, తుంబుర, హనుమల పాట

రచన : కీ॥శే॥ సముద్రాల

పాడినవారు;బాలమురళీకృష్ణ, పి.బి.శ్రీనివాస్, ఘంటసాల

నారద, తుంబుర } శ్రీకృష్ణ కృష్ణ కృష్ణ!
గోపాల బాలకృష్ణ!



నారద: ద్వాపర యుగమున
ద్వారక వెలసి
ధారుణినేలే నాథుడవీవే!
తుంబుర: దానవకోటి
దర్పమునణచి
ధర్మము బ్రోచే దైవము నీవే
ఇద్దరు: శ్రీకృష్ణ కృష్ణకృష్ణ
గోపాల బాలకృష్ణ!
హనుమ: సాకీ॥ శ్రీరామ రామ రామా
సీతా మనోభిరామా!
పల్లవి: శ్రీరామ రామరామా! సీతామనోభిరామా!
చరణం: పూవులన్నీ తెచ్చి పూజచేదామంటె-
పూవువే నీవైతివే!
వెలుగులన్నీ తెచ్చి ఆరతిద్దామంటె -
వెలుగువే నీవైతివే!
నను నమ్మి నేనే నిలిచిఉందామంటె -
నిలువెల్ల నీవుంటివే! ॥శ్రీరామ॥
శరణన్న పగవాని కరుణింపగాజాలు
నేరవేల్పు నీవేనయా;
ఎనలేని నీనామమహిమ శ్రీరామ
ఏనాటికెల్లరికి రక్ష! ॥శ్రీరామ॥


20 గరుడ దండకము

రచన ;
కీ॥శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి
పాడినవారు; బాలసుబ్రహ్మణ్యం



శ్రీమన్మహామేరు గాంభీ
ర్యమే మూర్తి
మంతమ్ముగా క్షీర
వారాన్నిధిన్
యోగనిద్రన్ వినోదించు ఆదిత్య
కోసమ్మె; భక్తాళి సంక్షేమ ధామమ్ముగా
ధారుణిన్ తేజరిల్లంగ: ప్రత్యక్ష
దైవంబునే గాంచి సేవించగా నోచ
గాలేని అజ్ఞానిపై, జాలిగా
భక్తహృద్మందిరంబందు ప్రత్యక్షమై
రక్ష చేసేవ దేవా! [illegible]

దీనావనా! రఘుకులాంబుధి పూర్ణ చంద్ర
శ్రీరామచంద్ర! సదయా, నవచిద్విలాస
సీతాసమేత, రవితేజ మనోజరూప
లోకాభిరామ! వరదా! తవసుప్రభాతం!



21] హనుమ. నారద
తుంబురులపాట

రచన ; డా|| సి.
నారాయణరెడ్డి
పాడినవారు ;
ఘంటసాల. బాల
మురళీకృష్ణ, పి. బి.
శ్రీనివాస్

హనుమ: సాకీ|| రామా! నీనామము భయతారకమయ్యా
అఖిలరాగమ్ములకు అవధినీవేనయ్యా!
కళలన్నిటికి దివ్యకళవు నీవయ్యా! నిన్ను
తలచగా శిలలైన పులకించునయ్యా!
నారద: నవరాగమే సాగెనులే
భువనాలు ఊయలలూగెనులే
తుంబుర: ఘనరాగమే విరిసే

బ్రహ్మాండజాలము కదలాడె
గగనాలు పొంగిపొంగి ఆడె!
హనుమ: సాకీ|| సుగుణధామా! రామా!
పల్లవి: నయనాభిరామా! నా తండ్రి రామా!
రఘుకులమౌళీ! నీపదధూళి
రాతిని నాతిగ చేసెనయా
గుండెనిండ నిను కోయని పిలిచిన
కొండలే జలజల కరుగునయా!

చర|| సాకేతరామ! కోదండరామ! పట్టాభిరామ! రామా!
రమణీయనామ! భువనైకధామ!
రవివంశసోమ! రామా!
భువిజాంతరంగ! సరసీజరంగ!
వరణీయశృంగ! రామా!
మునికల్ప భూజ రామా!
ఇనకోటి తేజ రామా!
కళ్యాణరామ రామా!
కైవల్య రామ రామా!
శ్రీరామా! శ్రీరామా! శ్రీరామా!


సాంకేతిక నిపుణులు

రచన: కీ॥ శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి
పాటలు: కీ॥ శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి
కీ॥ శే॥ సముద్రాల రామానుజాచార్య
డా॥ సి. నారాయణరెడ్డి,
రుద్ర, కొసరాజు
సంగీతం: స. రాజేశ్వరరావు
నృత్యం: పసుమర్తి కృష్ణమూర్తి
నేపథ్యం: ఘంటసాల, పి. బి. శ్రీనివాస్.
బాలమురళీకృష్ణ, బాలసుబ్రహ్మణ్యం,
మాధవపెద్ది సత్యం, సుశీల, యల్.
ఆర్. ఈశ్వరి, పద్మ, రమణ. సరోజిని
కళ: యస్. కృష్ణారావు
కూర్పు: బి. గోపాలరావు
ఛాయాగ్రహణ దర్శకుడు: యస్. వెంకటరత్నం
ఛాయాగ్రహణం: ఎ. ఆర్. కె. మూర్తి
అలంకరణ: పోతరాజు, వీరరాజు, సురేశ్
రమేష్, నారాయణ
దుస్తులు: బి. నారాయణమూర్తి
స్టంట్సు: రాఘవులు & పార్టీ
స్టిల్సు: డి. రాధాకృష్ణమూర్తి (మాతా స్టుడియో)
పబ్లిసిటి: స్టుడియో T. V. S.
అసోసియేట్ డైరెక్టర్: వై. ఈశ్వరరెడ్డి B.A.

పాటలు రికార్డింగు: ఎ. కోటేశ్వరరావు (భరణి)
మాటలు రికార్డింగు: కె. హరనాద్
స్టూడియో: వాహిని
ప్రాసెసింగ్: ఎ. డి. యస్. సుందరం
(విజయా లేబరేటరి)
సిని ఎఫెక్ట్సు: ఆర్. జమురాంరెడ్డి
స్పెషల్ ఎఫెక్ట్సు: వి. మదన్‌మోహన్ B.SC.,
సెట్టింగ్సు: టి. నీలకంఠన్
మౌల్డింగ్: పి. జి. దొరైస్వామి
చీఫ్ ఎలక్ట్రీషియన్: యు. శంకరనారాయణన్
స్టుడియో ప్రోగ్రామ్సు: సి. యస్. ప్రకాశరావు

సహాయకులు

దర్శకత్వం: గినిసెట్టి. G.D.F.A
సంగీతం: రాజగోపాల్
అలంకరణ: రమణ, సి. వెంకటేశ్వర్లు,
నాగేశ్వరరావు
కెమెరా: విశ్వనాధరావు, రఘునాధరెడ్డి
కళ: శంకర్
కూర్పు: బాబు, Ch. సుబ్బారావు
దుస్తులు: కృష్ణ, చక్రధరరావు, సాయి
సౌండు: గణేశన్. శివానందం


వీరాంజనేయ